క్లుప్తంగా

8న ధర్నాలు

చండూరు : ఈ నెల 8న కలెక్టరేట్, తహసీల్దార్ కార్యాలయాల వద్ద చేపట్టనున్న ధర్నాలను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొలుగూరి నర్సింహ పిలుపునిచ్చారు. శుక్రవారం చండూరులోని మాదగోని నర్సింహ భవన్‌లో జరిగిన మునుగోడు నియోజకవర్గ కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ కార్యదర్శి ఊషయ్య, మాజీ జెడ్పీటీసీ గోసుకొండ లింగయ్య, మండల అధ్యక్ష కార్యదర్శులు భిక్షం, సంజీవ, మునుగోడు కార్యదర్శి వెంకన్న, మర్రిగూడ కార్యదర్శి అంజయ్య, గట్టుప్పల కార్యదర్శి పెంటయ్య పాల్గొన్నారు.

శ్రమదానం

నల్లగొండ టూటౌన్: నల్లగొండలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీ సైన్స్ కళాశాల యూనిట్ -2, 4 ఆధ్వర్యంలో శుక్రవారం శ్రమదానం నిర్వహించారు. సైన్స్ కళాశాల ముందు పార్కింగ్ ప్రదేశం, సైన్స్ కళాశాల నుంచి ఆర్ట్స్ బ్లాక్ వెళ్లే మార్గంలో అడ్డుగా ఉన్న చెట్లు, గడ్డిని తొలగించి శుభ్రం చేశారు. సైన్స్ కళాశాల యూనిట్ల ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ జి.సుధాకర్, బి.వీరస్వామి వలంటీర్లు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి

తిప్పర్తి : మండలంలోని రామలింగాలగూడెం గ్రామంలో శ్రీభక్త మార్కండేయ స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని తిప్పర్తి మాజీ జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి అన్నారు. శుక్రవారం భక్త మార్కండేయ స్వామి ఆలయం ఉన్న గుట్టపైకి మెట్ల నిర్మాణ పనులను మార్కెట్ చైర్మన్ జూకూరి రమేష్‌తో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆలయం మెట్ల నిర్మాణానికి మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి రూ.5లక్షలు, మాజీ జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి రూ.50వేలు, వనపర్తి సైదులు రూ.50వేలు అందజేశారు. కార్యక్రమంలో ముత్తినేని శ్యాంసుందర్, పాశం సంపత్‌రెడ్డి, చింతకుంట్ల రవీందర్‌రెడ్డి, బద్దం సుధీర్, పాదూరి శ్రీనివాస్‌రెడ్డి, వనపర్తి అంజయ్య, శ్రీరాములు, కిన్నెర అంజి, మోష పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

కట్టంగూర్ : భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు పెంజర్ల సైదులు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన మండల భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కత్తుల శంకర్, సీఐటీయూ ప్రధాన కార్యదర్శి గద్దపాటి ఇస్తారి, ఉపాధ్యక్షులు బొల్లెద్దు నర్సింహ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు

మర్రిగూడ : ముందుగా వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి వస్తున్న మరో ద్విచక్ర వాహనదారుడు ఢీకొట్టడంతో ఇరు వాహనదారులకు గాయాలయ్యాయి. వివరాలు. మర్రిగూడ మండల కేంద్రానికి చెందిన పల్లె మల్లేష్, ఈద రాములు మాల్ నుంచి మర్రిగూడకు వస్తున్నారు. ఈ క్రమంలో గ్రామ సమీపంలోకి రాగానే మాల్‌కు చెందిన ద్విచక్ర వాహనదారుడు అతివేగంగా వచ్చి వీరు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టాడు. వీరిద్దరితోపాటు ఢీకొట్టిన వ్యక్తికి కూడా గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు మల్లేష్, రాములును ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం మరో ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

గణేశ్ నిమజ్జన వేడుకలు


నల్లగొండ పట్టణంలోని మానస విహార్‌లో వేడుకల్లో పాల్గొన్న భక్తులు


ప్రకాశం బజార్‌లో నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న భక్తులు


విద్యానగర్‌లో నిమజ్జన కార్యక్రమంలో కోలాట ప్రదర్శన


నల్లగొండ పట్టణంలోని ఆర్జీస్ కాలనీలో..


పాతబస్తీలో విగ్రహం వద్ద పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల


నల్లగొండ పట్టణంలోని కంచర్ల టవర్స్‌లో..


నల్లగొండ పట్టణంలోని గరుడాద్రినగర్‌లో...


నల్లగొండ పట్టణంలోని నందీశ్వరి కాలనీలో..


కట్టంగూర్‌లో గణేశ్ శోభాయాత్రలో పాల్గొన్న గ్రామస్తులు


నకిరేకల్ : మహిళల కోలాట ప్రదర్శనతో గణేశ్ నిమజ్జన శోభాయాత్ర

ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి


గణేశ్ నిమజ్జన వేడుకల్లో మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, చిత్రంలో కలెక్టర్

రామగిరి(నల్లగొండ): గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. గణేశ్ నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా పాతబస్తీ హనుమాన్ నగర్ ఒకటో నంబర్ విగ్రహం వద్ద శుక్రవారం మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నల్లగొండ నగర గణేశ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. లతీఫ్ సాహెబ్, బ్రహ్మంగారి గుట్టకు రూ.150 కోట్ల నిధులతో ఘాట్ రోడ్డు నిర్మాణం ప్రారంభించామని మంత్రి తెలిపారు. అన్ని వర్గాల పిల్లలు చదువుకునేలా నాణ్యమైన విద్య అందించడానికి నల్లగొండలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం చేపట్టామన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరద్ చంద్ర పవార్, ఇటికాల కృష్ణయ్య, వెంకట్‌నివాస్, గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కర్నాటి యాదగిరి, చింతా సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వేలంలో భారీ ధర పలికిన వినాయకుడి లడ్డూలు

చిట్యాల: పట్టణంలోని పీజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి చేతిలోని లడ్డూ రూ.1,80,016 లకు రెడ్డిపల్లి చంద్రయ్య–సుగుణ దంపతులు చేక్కించుకున్నారు. ఇదే వినాయకుడి వద్ద ఉంచిన రెండు కేజీల లడ్డూను రూ.50,016కు సామ లక్ష్మారెడ్డి–భాగ్యలక్ష్మి దంపతులు దక్కించుకున్నారు. సంతోష్‌నగర్‌లో నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం చేతిలోని 21 కేజీల లడ్డూకు నిర్వహించిన వేలం పాటలో బండారు శివ రూ.1,12,021 లకు దక్కించుకున్నాడు. తాళ్లవెల్లెంల గ్రామంలో యంగ్‌స్టార్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాకుడి చేతిలోని లడ్డూను రూ.38,116 లకు నల్లగొండకు చెందిన కొంగల కరుణాకర్–పూజిత దంపతులు దక్కించుకున్నారు.

కట్టంగూర్ : మండల కేంద్రంలోని రాంనగర్‌లో వినాయకుడి విగ్రహం వద్ద లడ్డూను రాంనగర్‌కు చెందిన అబ్బగోని సైదులు–కళమ్మ దంపతులు రూ.1,45,116 లకు వేలం పాట పాడి దక్కించుకున్నారు. కట్టంగూర్‌లోని శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయం వద్ద లడ్డూను కట్టంగూర్‌కు చెందిన పాలకాయ ఇందిరమ్మ రూ.60,116లకు, మండలకేంద్రంలోని కల్మెర రోడ్డులో యువచైతన్య యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద లడ్డూ ముక్కాంల అంజిబాబు–రూప దంపతులు రూ. 42,116 లకు దక్కించుకున్నారు.

గణేశ్ నిమజ్జనంలో అపశృతి

తిప్పర్తి : గణేశ్ నిమజ్జన వేడుకల్లో అపశృతి చోటుచేసుకుంది. నిమజ్జన వేడుకలను వెళ్లి తిరిగి వస్తుండగా ఓ వ్యక్తి ట్రాక్టర్ కింద పడి మృతి చెందాడు. ఈ ఘటన తిప్పర్తి మండలంలోని మర్రిగూడం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏశబోయిన యాదయ్య (45) శుక్రవారం గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయకుడిని నిమజ్జనం చేసి తిరిగి ఇంటికి వస్తుండగా ట్రాక్టర్ ముందు భాగంలో కూర్చున్నాడు. ఈ క్రమంలో మర్రిగూడం శివారులోకి రాగానే అదుపుతప్పి కింద పడిపోయాడు. అతడి పైనుంచి ట్రాక్టర్ వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం


ఎంజీయూలో రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎన్ఎస్ఎస్ సభ్యులు


చిట్యాల: అవార్డు పొందిన ఉపాధ్యాయులతో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్

నల్లగొండ టూటౌన్: యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సెస్ జాతీయ సేవా పథకం యూనిట్-2 ఆధ్వర్యంలో నల్లగొండలోని ఎంజీ యూనివర్సిటీలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్ -2 ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎం.ఆనంద్, ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిట్యాల: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ట్రస్మా ఆధ్వర్యంలో చిట్యాలలో ప్రైవేటు ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు సాదన మధుసూదన్, చిట్యాల ఎంఈఓ పానుగోతు సైదానాయక్, ట్రస్మా మండల అధ్యక్షుడు ఎండీ.జమీరోద్దిన్, కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పల్లె వినయ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు ముక్కాముల రామ్మోహన్, సుందర్‌రాజ్, గట్టు అలెగ్జాండర్, శ్రీధర్, శంకర్, నరేందర్, ప్రకాష్, విజయ్‌కుమార్, నర్సింహ, ఆనంద్, రవీందర్ పాల్గొన్నారు.

కనగల్: మండలంలోని పర్వతగిరి గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామ నాయకుడు వరికుప్పల రవి ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో హెచ్ఎం విజయప్రసాద్, ఉపాధ్యాయులు నేతగాని విజయకుమార్, శ్రీదేవి, స్వప్న, నరసింహ, మాజీ సర్పంచ్ నెలగందరాశి ముత్తయ్య, మాజీ ధర్మకర్త చనగాని రమేష్ గౌడ్, ఎస్ వెంకన్న పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్ మృతి

కేతేపల్లి: బండపాలెం గ్రామానికి చెందిన అంగన్‌వాడీ టీచర్ వంగూరి వెంకటమ్మ అనారోగ్యంతో గురువారం రాత్రి మృతి చెందింది. శుక్రవారం వెంకటమ్మ మృతదేహాన్ని సీఐటీయూ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు కందాల ప్రమీల సందర్శించి నివాళులర్పించారు. వారి వెంట అంగన్‌వాడీ టీచర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు పాడిచేటి అండాలు, సీపీఎం మండల కార్యదర్శి సీహెచ్.లూర్దుమారయ్య, ఆదిమళ్ల సుధీర్ తదితరులు ఉన్నారు.

మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

నకిరేకల్ : కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ పనిముట్లపై జీఎస్టీని మినహాయించడాన్ని హర్షిస్తూ నకిరేకల్ మండల ఓగోడు గ్రామంలో శుక్రవారం బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పార్టీ రాష్ట్ర నాయకురాలు కన్మంతరెడ్డి శ్రీదేవి, మండల అధ్యక్షుడు బుడిగె సైదులు, యానాల శంకర్‌రెడ్డి, యానాల శ్రీనివాస్‌రెడ్డి, చనగాని రాములు, ఉప్పల నాగరాజు, బండమీది శ్రీకాంత్, మాద ధనలక్ష్మి, మల్లేష్, శోభ, నాగయ్య, వెంకన్న పాల్గొన్నారు.

నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

గట్టుప్పల్ : మండల కేంద్రంలోని శివాలయం నూతన పాలకవర్గ సభ్యులు మాడ వెంకటరమణ శర్మ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. శివాలయ దేవస్థాన గౌరవ అధ్యక్షుడిగా మాదగాని సత్తయ్య గౌడ్, గౌరవ సలహాదారులుగా రాపోలు మధుసూదన్, అధ్యక్షుడిగా గంజి కృష్ణయ్య, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా చెరిపెల్లి ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా కర్నాటి వెంకటేశం, బొల్లెపల్లి వెంకటేశం, భీమగాని మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా మోదుగు సత్తిరెడ్డి, కోశాధికారిగా బావండ్ల శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా, కర్నాటి సుధాకర్, సంగెం శ్రీహరి, నేలంటి వెంకటేశం మరో 17 మంది కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.

ఒకేరోజు అక్కాచెల్లెళ్లు మృతి

కనగల్: ఒకేరోజు అక్కాచెల్లెళ్లు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని శాబ్దుల్లాపురం గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. రాపోలు శారదాంబ(95), సంగెపు అంజూర(85) సొంత అక్క చెల్లెళ్లు. శారదాంబ శుక్రవారం ఉదయం గుండెపోటుతో మృతిచెందింది. అంజూర కొన్ని రోజులుగా ఉబ్బసం వ్యాధితో బాధపడుతూ ఇదే రోజు చెందింది. సొంత అక్క చెల్లెళ్లు ఒకేరోజు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు. శారదాంబ నేత్రాలను దానం చేశారు. గణేష్ నిమజ్జనం రోజే ఇద్దరు మృతి చెందడంతో శోభాయాత్రలను ఉత్సవ కమిటీ సభ్యులు ఆపివేశారు.

గోమాతకు పూజలు

నార్కట్‌పల్లి: మండలంలోని హైస్కూల్ రోడ్డులో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద శుక్రవారం మహిళలు గోమాత పూజా కార్యక్రమం నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని వినాయక మండపం వద్ద గోమాతకు కుంకుమార్చన, ప్రత్యేక పూజలు చేశారు.

ట్రై సైకిల్ బహూకరణ


ట్రై సైకిల్ అందజేస్తున్న బత్తుల ఊషయ్య

నార్కట్‌పల్లి: కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఊషయ్య శుక్రవారం తన సొంత ఖర్చులతో దివ్యాంగుడు దేవిరెడ్డి ప్రతాప్‌రెడ్డికి రూ.40 వేల విలువ చేసే విద్యుత్ బ్యాటరీ ట్రై సైకిల్ అందజేశారు. కార్యక్రమంలో కోమటిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, నల్లబోతు సత్తయ్య, చిరుమర్తి ధర్మయ్య, గుత్తా నర్సిరెడ్డి, పల్లె నరేందర్‌రెడ్డి, సోమనబోయిన మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌బీటీ బుక్స్ అందజేత

మర్రిగూడ : జిల్లా కేంద్రంలో జరిగిన ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో శుక్రవారం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఉదావత్ లచ్చిరాం తనకు కేంద్ర ప్రభుత్వం విద్యాశాఖ నేషనల్ బుక్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా అందించిన ఎన్‌బీటీ బుక్స్‌ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠిలకు అందజేశారు. ఆయన వెంట పలువురు ఉపాధ్యాయులు ఉన్నారు.

ఉత్తమ సేవలకు గుర్తింపు

ఉపాధ్యాయ దినోత్సవాన్ని శుక్రవారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఉత్తమ ఉపాధ్యాయులకు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, కలెక్టర్ ఇలా త్రిపాఠి శాలువాలు కప్పి, మెమొంటోలు అందజేసి సత్కరించారు. –సాక్షి నెట్‌వర్క్


ఎండీ. యూసుఫ్, ఉర్దూమీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మాల్‌బౌలి, నల్లగొండ


డి. చందూనాయక్, గెజిటెడ్ హెచ్ఎం–జీహెచ్ఎస్ లైట్ | డి.లలితాదేవి, గెజిటెడ్ హెచ్ఎం–మాల్‌బౌలి | కె. రఘుపాల్‌రెడ్డి, గెజిటెడ్ హెచ్ఎం, రామగిరి | జి.వెంకట్‌రెడ్డి, గెజిటెడ్ హెచ్ఎం జెడ్పీహెచ్ఎస్ కంచనపల్లి | కె.రామాచారి, గెజిటెడ్ హెచ్ఎం జెడ్పీహెచ్ఎస్ ఇటుకలపాడ్ | ఎం. సైదులు, గెజిటెడ్ హెచ్ఎం జెడ్పీహెచ్ఎస్ పెర్మకొండారం | ఆర్. జ్యోతి, గెజిటెడ్ హెచ్ఎం జెడ్పీహెచ్ఎస్ చిత్తలూరు


పి.రజిత, ఎస్‌జీటీ, ఎంపీపీఎస్, చిన్ననారాయణపురం | గంట వెంకటేశ్వర్లు, ఎస్ఏ జెడ్పీహెచ్ఎస్ చండూరు | ఎండీ. నయీముద్దీన్, జెడ్పీహెచ్ఎస్ చిన్నకాపర్తి | పి.వెంకన్న, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ ఎలికట్టె | ఎన్. శ్రీనయ్య, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్, నేరడ | డి. కైలాసం, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్, పెద్దకాపర్తి | సీ.హెచ్. కేశవ్, ఎస్ఏ, తేరటుపల్లి | కె.శ్రీనివాసచార్యులు, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ అంతంపేట | జి.రుతమ్మ, ఎస్ఏ, ఎంపీ యూపీఎస్, పానుగోడు | ఎన్.శ్రీనివాసులు, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ రేగట్టె | డి.రజిత, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ చిన్నమాదారం


ఎం. అరుణ ఎస్ఏ హిందీ, జెడ్పీహెచ్ఎస్ దోరెపల్లి | జి. విమల భాగ్యమ్మ, ఎస్ఏ బయోసైన్స్ జెడ్పీహెచ్ఎస్ జి.ఎడవెల్లి | కె.కరుణాకర్, ఎస్ఏ మ్యాథ్స్, జెడ్పీహెచ్ఎస్, కనగల్ | చింతల సుధీర్‌కుమార్, ఎస్ఏ తెలుగు, జెడ్పీహెచ్ఎస్ పామనగుండ్ల | పి. శ్రీనివాసులు, ఎస్ఏ హిందీ, జెడ్పీహెచ్ఎస్ పరడ | వై.నర్సిరెడ్డి, ఎస్ఏ ఫిజికల్ సైన్స్ జెడ్పీహెచ్ఎస్, కేతేపల్లి | టి.లావణ్య, టీజీటీ కామర్స్, టీజీఎంఎస్ కొర్లపాడ్ | ఆర్.శ్రీధర్‌రెడ్డి, ఎస్ఏ ఇంగ్లిష్, జెడ్పీహెచ్ఎస్ కేతేపల్లి | వి. రఘువీర్, ఎస్ఏ బయోసైన్స్, జెడ్పీహెచ్ఎస్, కొప్పోలు | కె. స్వరాజ్యం, పీఎస్ హెచ్ఎం ఎంపీపీఎస్, శివన్నగూడ | డి. మంజుల, ఎస్ఏ హిందీ, ఎంపీయూపీఎస్ వట్టిపల్లి


సజితారెడ్డి, పీజీటీ, టీజీఎంఎస్ మర్రిగూడ మండలం | కె. సత్తిరెడ్డి, ఎస్ఏ మ్యాథ్స్, జెడ్పీహెచ్ఎస్ పానుగోడు | పి.రవీందర్, ఎస్ఏ ఫిజికల్ సైన్స్, జెడ్పీహెచ్ఎస్, ఊకొండి | ఎండీ. సులేమాన్ అలీ, ఎస్ఏ, గోరెంకలపల్లి | సీహెచ్. రవీందర్, ఎస్ఏ తెలుగు, జెడ్పీహెచ్ఎస్ నకిరేకల్ | మద్ది సుజాత, ఎస్ఏ ఇంగ్లిష్, ప్రభుత్వ గర్ల్స్ హైస్కూల్, రామగిరి | రజియా సుల్తానా, ఎస్ఏ ఉర్దూ ఆర్పీ రోడ్డు, నల్లగొండ | ఐ.శ్రీనివాస్ రవి, ఎస్ఏ మ్యాథ్స్, ఎంపీయూపీఎస్, జి.చెన్నారం | ఎం. వెంకటరెడ్డి, ఎస్ఏ ఇంగ్లిష్, జెడ్పీహెచ్ఎస్ అప్పాజీపేట | ఎం.యాదగిరి, ఎస్ఏ ఇంగ్లిష్ జెడ్పీహెచ్ఎస్, నర్సింగ్‌బట్ల | ఎండీ. అలీముద్దీన్, ఎస్ఏ మ్యాథ్స్, జీపీహెచ్ఎస్ నల్లగొండ


ఫమీదా పర్వీన్, ఎస్ఏ, గర్ల్స్ హైస్కూల్, మాన్యంచెల్క | బి.భద్రయ్య, ఎస్ఏ బయోసైన్స్ జెడ్పీహెచ్ఎస్, దోమలపల్లి | డి.యాదమ్మ, ఎస్ఏ హిందీ, జెడ్పీహెచ్ఎస్ దోమలపల్లి | వి.వినోద్‌కుమార్, ఎస్ఏ ఫిజికల్ సైన్స్ జెడ్పీహెచ్ఎస్ నర్సింగ్‌బట్ల | జి.నాగార్జున, ఎస్ఏ ఇంగ్లిష్ జెడ్పీహెచ్ఎస్ ఎల్లారెడ్డిగూడెం | ఎన్.వెంకటేశ్వర్లు ఎస్ఏ మ్యాథ్స్ జెడ్పీహెచ్ఎస్ మామిడాల | డి.గోవర్ధనచారి, ఎస్ఏ తెలుగు, జెడ్పీహెచ్ఎస్, నెమ్మాని | జి.అండాలు ఎస్ఏ తెలుగు, జెడ్పీహెచ్ఎస్ మాదారం కలాన్ | సీహెచ్. శంకర్‌నారాయన్, పీజీటీ టీజీఎంఎస్ వల్లాల | డి. శ్రీనివాస్, ఎస్ఏ ఇంగ్లిష్, జెడ్పీహెచ్ఎస్ తిప్పర్తి | ఎం. రమేష్ పీజీటీ తెలుగు టీజీఎంఎస్ తిప్పర్తి | కుంచం నాగమణి, ఎంపీపీఎస్ ఎంజీఎం బోదంగిపర్తి